# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక : 109 పేజీలు :08 ఎడిటర్ వి శ్రీనివాసరావు మంగళవారం జులై 08 2025


## కేసులకు భయపడేది లేదు...

## జగన్ జెండా వదిలేది లేదు: పేర్ని నాని

-సత్తెనపల్లి పోలీసుల విచారణకు హాజరైన పేర్ని నాని

-అధికార పార్టీ ఒత్తిడితోనే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపణ

-పోలీసులు అమాయకులు, బదిలీలకు భయపడుతున్నారని వెల్లడి

-రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన అంటూ తీవ్ర విమర్శలు

"ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు విచారణకు పిలిచినా భయపడేది లేదు. జగన్ జెండాను వదిలే ప్రసక్తే లేదు" అంటూ మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని అధికార కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తనపై నమోదైన కేసు విచారణలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌కు హాజరైన పేర్ని నాని... విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**అధికార పార్టీ ఒత్తిడితోనే కేసులు..!**



"గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెంటపాళ్ల గ్రామంలో పర్యటించినప్పుడు నేను కూడా ఆయన వెంట ఉన్నాను

2

## జగన్ కేసుల విచారణను వేగవంతం చేయాలి

- దేవినేని ఉమా డిమాండ్

- అసెంబ్లీకి రాలేని జగన్ ప్రతిపక్షానికి కూడా పనికిరారు: దేవినేని ఉమా

-బెయిల్ పై ఉంటూ చట్టబద్ధ సంస్థలను బెదిరిస్తున్నారని ఆరోపణ

-11 సీట్లు వచ్చినా వైసీపీ నేతలు బుద్ధి మార్చుకోవడం లేదని మండిపాటు



2

## జడ్జి అధికారిక నివాసంలో భారీగా నగదు దొరకడం

# ఘోరమైన నేరం

-ఈ విషయంలో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది: ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

2

-జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నామన్న ఉపరాష్ట్రపతి

-మూడు దశాబ్దాల నాటి సుప్రీంకోర్టు తీర్పే ఇందుకు కారణమని వెల్లడి

-న్యాయమూర్తులను కాపాడాలి కానీ, ఇలాంటి ఘటనలు ఆందోళనకరం అన్న ధన్‌ఖడ్

-కేరళ పర్యటనలో భాగంగా న్యాయ విద్యార్థులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు



## అంతరిక్షం నుంచి ఇస్రో చైర్మన్‌తో మాట్లాడిన

# శుభాంశు శుక్లా

-ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుక్లా

-యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌లో పరిశోధనలు

-ఆరోగ్యం, మిషన్ పురోగతి, శాస్త్రీయ ప్రయోగాలపై ఇస్రో చైర్మన్ కు వివరణ

-ఈ మిషన్ పరిశోధనలు గగన్‌యాన్‌కు అత్యంత కీలకమని స్పష్టం చేసిన ఇస్రో

భారత ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌కు కీలకమైన సమాచారాన్ని అందిస్తూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్‌తో మాట్లాడారు. యాక్సియమ్-4 (ఏఎక్స్-4) మిషన్‌లో భాగంగా ఐఎస్-ఎస్‌లో ఉన్న శుక్లా, జూలై 6న ఇస్రో ఛైర్మన్‌కు ఫోన్ చేసి తన ఆరోగ్యం, మిషన్ పురోగతి, నిర్వహిస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి వివరించినట్లు ఇస్రో సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

2



## తెలంగాణలో

# జాతీయ క్రీడలు నిర్వహించాలి

ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రేవంత్ భేటీ

'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' రాష్ట్రానికి కేటాయించాలని కోరిక

క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని మనవి

క్రీడాకారులకు రైలు ఛార్జీల రాయితీ పునరుద్ధరించాలని డిమాండ్

తెలంగాణలో క్రీడారంగానికి పెద్దపీట వేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమయ్యారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని ఈ భేటీలో ఆయన కేంద్రమంత్రిని కోరారు.

2



## పవన్ ను హీరోగా చూడటం కాపుల ఖర్మ:

-జక్కంపూడి రాజా

-రంగా, ముద్రగడలాంటి వారే కాపులకు నిజమైన హీరోలు అన్న జక్కంపూడి

-చంద్రబాబును సీఎం చేయడానికే పవన్ పార్టీ పెట్టారా? అని ప్రశ్న

-చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా మహిళలు, రైతులు

-మోసపోవడం ఖాయమన్న బొత్స



2

## టీడీపీలో కష్టపడేవారికే

# పదవులు..

-ఈ నెలాఖరులోగా ఏఎంసీ, దేవాలయ కమిటీల నియామకం పూర్తి చేస్తామన్న మంత్రి

-గత పొరపాట్లు పునరావృతం కానివ్వం.. పార్టీలో సంస్కరణలు తెస్తామని వెల్లడి

-ప్రతి 4 నెలలకోసారి కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా ప్రత్యేక కార్యక్రమాలకు ప్రణాళిక



టీడీపీలో ఇకపై కష్టపడి పనిచేసే వారికే పదవులు దక్కుతాయని, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి గౌరవించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన అన్నారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొని కీలక ప్రసంగించారు.

## ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

-గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి

-ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ

2



# ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోంది

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు

# టీడీపీలో కష్టపడేవారికే పదవులు..

గతంలో జరిగిన పొరపాట్లను పునరావృతం చేయబోమని, పార్టీలో ఏమైనా తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా నామినేటెడ్ పదవులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ), దేవాలయ కమిటీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు, ప్రతి నాలుగు నెలలకోసారి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లేలా సరికొత్త కార్యక్రమాలను రూపొందిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై లోకేశ్ విమర్శలు గుప్పించారు. "సొంత కార్యకర్తలను కారు కింద తొక్కేసిన నేత జగన్. కనీసం వారిని పరామర్శించేందుకు కూడా వెళ్లలేదు. కానీ కందుకూరు దుర్ఘటన జరిగినప్పుడు చంద్రబాబు ప్రతి ఇంటికీ వెళ్లి క్షమాపణ చెప్పారు. మనకి, వాళ్లకి ఇదే తేడా" అని లోకేశ్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఆలోచించి, ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన కేడర్‌కు సూచించారు.

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఈ ఏడాదిలోనే నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేస్తున్నామని, మిగిలిన ఉద్యోగాలను కూడా పద్ధతి ప్రకారం భర్తీ చేస్తామని లోకేశ్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# పవన్ ను హీరోగా చూడటం కాపుల ఖర్మ:

జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా జక్కంపూడి రాజా... పవన్‌ను లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమాలో నాలుగు స్టెప్పులు వేసి మైక్ పట్టుకున్నంత మాత్రాన హీరో అయిపోరని, అలాంటి వ్యక్తిని హీరోగా చూడటం కాపుల ఖర్మ అని ఘాటుగా విమర్శించారు. పిఠాపురంలో వంగా గీత అధ్యక్షతన జరిగిన వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కల్యాణ్ తనను తాను ముఖ్యమంత్రి చేసుకోవడానికి పార్టీ పెట్టారా లేక చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి పెట్టారా అని కాపు యువత ప్రశ్నించుకోవాలని జక్కంపూడి రాజా అన్నారు. వంగవీటి మోహన రంగా, ముద్రగడ పద్మనాభం వంటి వారే కాపులకు నిజమైన హీరోలని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత పవన్ ఎన్నిసార్లు పిఠాపురం వచ్చారని, ఇక్కడి ప్రజల సమస్యలను పట్టించుకున్నారా అని నిలదీశారు. రాజకీయంగా జన్మనిచ్చిన పిఠాపురంలోనే పవన్ రాజకీయంగా అంతం అవుతారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు మోసపోవడం ఖాయమని ఆరోపించారు. మాయమాటలు చెప్పేవారిని మోసగాళ్లు అనడంలో తప్పేలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తామనడం దారుణమని అన్నారు. "బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ" అనే నినాదంతో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీధికో రెండు బెల్టు షాపులు పెట్టారని, గంజాయి వ్యాపారంతో యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని విమర్శించారు. మరో నేత తోట నరసింహం మాట్లాడుతూ, పిఠాపురంలోనే కూటమిలో కుర్చీలు, జెండాలతో కొట్టుకునే స్థాయికి విభేదాలు వచ్చాయని ఎద్దేవా చేశారు

# కేసులకు భయపడేది లేదు... జగన్ జెండా వదిలేది లేదు

. కేవలం మూడు కార్లలో వెళ్లిన వంద మందిలో ఒకడినైన నాపై ఏకంగా 11 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగమే," అని పేర్ని నాని ఆరోపించారు. ఈ కేసులో సత్తెనపల్లి పోలీసుల తప్పేమీ లేదని, వారు కేవలం పైనుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తున్నారని అన్నారు. "అధికార పార్టీ నేతలు చెప్పినట్టు వినకపోతే బదిలీలు చేస్తామని, సస్పెండ్ చేస్తామని పోలీసులను భయపెడుతున్నారు. ఆ ఒత్తిడితోనే వారు అమాయకులపై కేసులు పెట్టాల్సి వస్తోంది" అని నాని వ్యాఖ్యానించారు.

**రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన!**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన సాగడం లేదని, సైకో, నరకాసుర పాలన నడుస్తోందని పేర్ని నాని తీవ్రంగా ధ్వజమెత్తారు. "ప్రతిపక్ష నేతల గొంతు నొక్కాలనే దురుద్దేశంతోనే ఇలాంటి తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. నన్ను మహా అయితే బందరు నుంచి సత్తెనపల్లికి తిప్పుతారు, అంతకుమించి ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఇలాంటి బెదిరింపులకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడరు" అని స్పష్టం చేశారు.

# జగన్ కేసుల విచారణను వేగవంతం చేయాలి

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి రాలేని జగన్ ఒక పిరికిపందని, ఆయన ప్రతిపక్ష నేతగా కూడా కొనసాగేందుకు అనర్హుడని ఎద్దేవా చేశారు. అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బెయిల్‌పై బయట ఉన్న జగన్, చట్టాలను కాపాడే వ్యవస్థలనే బెదిరించేలా వ్యవహరించడం దారుణమని దేవినేని ఉమ అన్నారు. ప్రజాస్వామ్యం, న్యాయస్థానాలంటే ఆయనకు ఏమాత్రం గౌరవం లేదని విమర్శించారు. జగన్‌పై ఉన్న కేసుల విచారణను పోలీసు, న్యాయవ్యవస్థలు ఒక సవాలుగా స్వీకరించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. వైఎస్ హయాంలో పెట్టిన కేసుల కోసం తాను ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నానని గుర్తుచేశారు. గత ఐదేళ్లలో జగన్ చేయలేని అభివృద్ధిని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలోనే చేసి చూపించారని ఉమ స్పష్టం చేశారు. "ఒక్క ఛాన్స్" అని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఇప్పుడు మళ్లీ సింగయ్య శవం లాంటి ఘటనలతో కుయుక్తులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతల బుద్ధి మారడం లేదని, ఇంకా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి కుతంత్రాలు మానుకోకపోతే ప్రజలే వైసీపీని తరిమి తరిమి కొడతారని దేవినేని ఉమ హెచ్చరించారు.

# జడ్జి అధికారిక నివాసంలో భారీగా నగదు దొరకడం ఘోరమైన నేరం

జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నగదు దొరికిన కేసులో ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా న్యాయవ్యవస్థ అనుమతి లేకుండా న్యాయమూర్తిపై కేసు నమోదు చేయడానికి వీల్లేకుండా పోయిందని ఆయన అన్నారు. సోమవారం కేరళ పర్యటనలో భాగంగా కొచ్చిలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ (%చీఖూూా%) విద్యార్థులు, అధ్యాపకులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జస్టిస్ వర్మ కేసును ప్రస్తావిస్తూ, ఓ హైకోర్టు న్యాయమూర్తి అధికారిక నివాసంలో అంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం 'ఘోరమైన నేరం' అని అభివర్ణించారు. "ఆ డబ్బు ఎక్కడిది? దాని మూలాలేంటి? ఒక న్యాయమూర్తి ఇంటికి అది ఎలా చేరింది?" అని ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఘటనలో పలు చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, దీనిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. "కేంద్ర ప్రభుత్వం చేతులు కట్టేసినట్లుగా ఉంది. 90వ దశకంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా మేం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నాం. నేను న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని, న్యాయమూర్తుల రక్షణను గట్టిగా సమర్థిస్తాను. అనవసరమైన వ్యాజ్యాల నుంచి వారిని కాపాడాలి. కానీ ఇలాంటి తీవ్రమైన ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది," అని ధన్‌ఖడ్ అన్నారు. మార్చి 14, 15 తేదీల మధ్య రాత్రి న్యాయవ్యవస్థకు ఒక చీకటి రాత్రి అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో జస్టిస్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు, బయట ఉన్న ఓ గదిలో కాలిపోయిన నోట్ల కట్టల సంచులు బయటపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ విచారణ జరుపుతోంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు గతంలోనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సూచించారు.

# తెలంగాణలో జాతీయ క్రీడలు నిర్వహించాలి

రాష్ట్రంలో 'ఖేలో ఇండియా'తో పాటు ప్రతిష్ఠాత్మకమైన 40వ జాతీయ క్రీడలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ విన్నవించారు. ఈ మెగా ఈవెంట్ల నిర్వహణకు తెలంగాణ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. క్రీడల నిర్వహణకు అవసరమైన శిక్షణ, వసతుల కల్పన కోసం 'ఖేలో ఇండియా' పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# అంతరిక్షం నుంచి ఇస్రో ఛైర్మన్‌తో మాట్లాడిన శుభాంశు శుక్లా

ఈ సంభాషణ సందర్భంగా, శుక్లా చేపడుతున్న ప్రయోగాల గురించి ఛైర్మన్ నారాయణన్ ఆరా తీశారు. మిషన్ పూర్తయ్యాక సవివరమైన డాక్యుమెంటేషన్ అందించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ఈ మిషన్ నుంచి లభించే పరిశోధనలు, ఫలితాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష యాత్రకు అత్యంత కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో ఇస్రోకు చెందిన పలువురు సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం తాను ఐఎస్ఎస్‌లో నిర్వహిస్తున్న శాస్త్రీయ అధ్యయనాల లక్ష్యాలు, ఎదురవుతున్న సవాళ్లపై శుక్లా వారికి అప్‌డేట్స్ ఇచ్చారు. ఈ మిషన్‌కు ఇస్రో నిరంతరం మద్దతు అందిస్తుందని నారాయణన్ పునరుద్ఘాటించారు. ప్రయోగానికి ముందు శుక్లాకు మార్గనిర్దేశం చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా, మిషన్ సంసిద్ధతలో భాగంగా స్టాండ్‌బై వ్యోమగామిగా ఉన్న ప్రశాంత్ బాలన్ నాయర్‌తో కూడా ఇస్రో అధికారులు నిరంతరం చర్చిస్తున్నట్లు తెలిపారు



# దానవాయిపేట, శృంగవృక్షం గ్రామాలలో సూపరి పాలనలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దివ్య..



కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం మత్స్య కారుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇవాళ కోన ప్రాంతంలో పర్యటించిన యనమల దివ్యకు గంగపుత్రులు అఖండ స్వాగతం పలికారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చొక్కా కాశీ, చొక్కా బుల్లెబ్బాయి ఆధ్వర్యంలో దానవాయిపేట్లో ఇంటింటా టీడీపీ ప్రచారం కార్యక్రమాన్ని సీనియర్ నేత యనమల రాజేష్, మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు లతో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య ప్రారంభించారు. ఇంటింటికి వెళ్ళిన ఎమ్మెల్యేకు మంగళ హారతులు పట్టిన మహిళలు మా దివ్యమ్మ పలుకే బంగారమాయే....వేట నిషేధ భృతి 20 వేలు ఇస్తామని చెప్పి మాట నిలుపుకున్న మా మంచి ఎమ్మెల్యే మా యనమల దివ్య అంటూ కీర్తించారు. ప్రతి ఇంటికి వెళ్ళిన ఎమ్మెల్యే తొలి ఏడాదిలో అమలు చేసిన పథకాలను వివరిస్తూ ఆర్థిక ప్రయోజనం పొందిన లబ్దిదారులతో జీపీఎస్ లోకేషన్ షేర్ చేసారు ఈసందర్బంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ జాలర్లకు వేట నిషేధ భృతి 20వేలు అందించామని, మున్ముందు మరిన్ని పథకాల ద్వారా మత్స్య కారులకు ఆర్థిక పరిపుష్టి అందిస్తామన్నారు. అలాగేశృంగవృక్షం గ్రామంలో పర్యటించారు. ఈకార్యక్రమంలో కాలిపోయిన చంద్రరావు,,కొయ్యా కేశవ్,గంటా లక్ష్మణ్, అంగుళూరి సుధాకర్,కొయ్యా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం




ప్యాపిలి:

రసాయనిక ఎరువుల ఉత్పత్తుల కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్ప త్తులే ఆరోగ్యరమైనవని తహసీల్దార్ భారతి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ను సోమవారం ఆమె పరిశీలించారు. పెద్ద పూదిళ్ళ, రాచెర్ల యూనిట్లలోని రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన ఆకుకూరలు, కూరగాయలు, ఆహార ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్యనమ న్యలను తగ్గించుకోవచ్చవమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చెన్నప్ప, రవి కుమార్, అభిషేక్ రాజ్, పులికొండ, జనార్ధన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్ధికాభివృద్దె ప్రభుత్వ లక్ష్యం..

## గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి.

మాడుగుల

రైతులు ఆర్ధికాభివృద్దె చెందడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారథి. పిలుపు నిచ్చారు. సోమవారం మాడుగులలో టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా మంజూరైన రుణాలు, ఇన్సూరెన్స్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ కోన తాతరావు. నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి. సమక్షంలో జరిగినఈ కార్యక్రమానికి హాజరైన పార్ధసారథి మాట్లాడుతూ ఇప్పటి కి దాదాపు 1400 కోట్ల రూపాయల రుణాలు రైతులకు మంజూరు చేశామన్నారు.రైతులు ఆర్ధికా భివృద్ధి చెందాలన్న లక్యంతొ తక్కువ వడ్డీకే రుణాలు అందించడం. జరుగుతుందన్నారు.రైతులు ఏ పంట సాగు చేసిన వారికి తక్కువ వడ్డీకె డీసీసీబీ అందిస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు. 2, 58,88,000. విలువ గల చెక్కులను మంత్రి చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు,. అనంతరం గత వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గత ముఖ్యమంత్రి రాష్టాన్ని అప్పులు ఊబిలో నెట్టేసారని. గడిచిన 5 ఏళ్ల కాలంలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. రాష్టాన్ని గాడిలో గాడిలో పెట్టేందుకు ఆ అప్పులు తెచ్చిన చోటు, ఖర్చుపెట్టిన విధానం అర్థం చేసుకోవడానికి ఎంతో అనుభవం ఉన్నా సీఎం నారా చంద్రబాబు నాయుడు. కు ‌ గ ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ పయనం కల్పిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు. నియోజకవర్గ పరిశీలికుడు వాసిరెడ్డి ఏసుదాసు. పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు. మార్కెట్ కమిటి చైర్మన్ పుప్పాల అప్పలరాజు. మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

## పటేల్ గూడ పరిధిలో కోటి పది లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే జిఎంఆర్



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ హరివిల్లు కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విలీన గ్రామాల పరిధిలో ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా సంగమేశ్వర స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు గోపాల్, కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి..

## త్వరలో వంటశాల, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభం : - పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు.



పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు. ప్రధానంగా నిత్య అన్నదానం కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక కిచెన్ తోపాటు.. వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణమండపం, శాలహారం, గుడి ఆదాయం కోసం దుకాణాల సముదాయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ విషయంలో రాజకీయాలు వద్దు

## -బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): డంపింగ్ యార్డ్ విషయంలో మేము రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, ప్రజల ప్రయోజనమే మాకు ముఖ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నల్లవల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, జేఏసీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "డంపింగ్ యార్డ్ విషయంలో మేము మొదటి నుంచీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నాం. డంపింగ్ యార్డ్‌ను అడ్డుకునే ప్రయత్నంలోనే ప్రజలకు సమాచారం అందించాం. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) మద్రాసులో దాఖలైన పిటిషన్ నేడు విచారణకు వస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది," అని తెలిపారు.

"డంపింగ్ యార్డ్ విషయంలో మనమందరం కలిసికట్టుగా ఉండాలి. రాజకీయాలకు తావు లేకుండా ప్రజల హక్కులను కాపాడుకునే దిశగా సమష్టిగా పోరాటం కొనసాగించాలి," అని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల్లో అనవసరమైన పోస్టులు పెడితే, ప్రజల మధ్య భిన్నాభిప్రాయాలు కలుగవచ్చని హెచ్చరిస్తూ, అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, భాస్కర్, సుధాకర్ రెడ్డి, బుచ్చయ్య, ప్రకాష్, వినోద్, అంజయ్య, శంకర్, పోచయ్య, పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనంతగిరి. జులై. 07 శుభోదయం న్యూస్: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కలకొండ నాగరాజు ఎం ఎస్ పి గ్రామ శాఖ అధ్యక్షుడు కలకొండ శేఖర్ ఆధ్వర్యంలో విజయవంతం చేయబడింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకార కొండలు మాదిగ పాల్గొని జెండాఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు బొడ్డు బొడ్డుపల్లి ప్రవీణ్, కొండేటి కోటయ్య, మేళ్లచెరువు గురవయ్య, నందిగామ అశోక్, గోడపురి కోటయ్య పాల్గొన్నారు.



# పి అంకంపాలెంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ వేడుకలు

జీలుగుమిల్లి, శుభోదయం న్యూస్: ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

పి.అంకంపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ మరియు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముందుగా బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి ఎమ్మెల్యే పుల మాలలు వేశారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ వేడుకల్లో ఏర్పాటు గ్రామస్థులతో నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. మాదిగల రిజర్వేషన్ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేసిన కృషిని అందరూ ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలి శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు...

## రాళ్లకత్వ గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

జిన్నారం, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లోని పలు మండలాలను మునిసిపాలిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు కష్టాలు తెచ్చే పెట్టే పరిస్థితి నెలకొందని పచ్చడి గ్రామాలను మునిసిపాలిటీలుగా మార్చి రైతుల అసైన్ భూములను తీసుకోవాలని ఉద్దేశమా ఇటీవల సర్వేనెంబర్ 286 లో రైతులకు నోటీసులు ఇవ్వడం కారణం ఇదేనా ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేసిన రాళ్లకత్వ గ్రామ ప్రజలు యువకులు, చిన్నలు, పెద్దలు వ్యక్తం చేయడం జరిగింది పటాన్చెరు నియోజకవర్గంలోని అనేక గ్రామాలను మునిసిపాలిటీలుగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం సరికాదని మరియు రైతుల అసైన్డ్ భూములకు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ రాళ్లకత్వ గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామాలలో చిన్న సన్నకారు రైతులు రైతు కూలీలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని గ్రామపంచాయతీ హోదాను కోల్పోతే గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వర్తించవని గ్రామ కంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న వ్యవసాయ రుణాలు విషయంలో వెసులుబాట్లు కోల్పోయే



ప్రమాదం ఉందని ప్రజల అభిప్రాయం పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం ముందుకు సాగాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామ ప్రజలు పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ నగరపాలక సంస్థ "స్టాండింగ్ కమిటీ మెంబర్" గా శ్రీమతి శ్రీ "అలంపూరు విజయలక్ష్మి" ఎన్నిక

క్రిష్ణ జిల్లా ప్రతినిధి - ఈశ్వర్ (శుభోదయం న్యూస్): విజయవాడ సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ మల్లాది విష్ణు గారి ఆశీస్సులతో విజయవాడ నగరపాలక సంస్థ "స్టాండింగ్ కమిటీ మెంబర్" గా ఎన్నికైన సందర్భంగా 62వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ "అలంపూరు విజయలక్ష్మి" గారు గౌరవ పరంగా ఆంధ్రప్రభ కాలనీ సింగ్ నగర్ జనహిత సదనం కార్యాలయం నందు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాజీ ఏపీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్యశ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారిని కలిసి శాలువాతో సత్కరించడం జరిగినది శుభాకాంక్షలు. అనంతరం శ్రీ అలంపూర్ విజయలక్ష్మి గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.



# కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ పర్మిషన్ వచ్చేంత వరకు పోరాటం ఆగదు...

## -ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 6వ రోజు కొనసాగుతున్న దీక్షకు

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల, వైసిపి మాజీ ఎమ్మెల్యే అంజద్ భాష మద్దతు

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): సోమవారం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్,భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో వైయస్సార్ ఆర్కిటెక్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో జరుగుతున్న 6 రోజు దీక్షలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అలాగే వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే అంజద్ భాష మద్దతు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ ఆర్కిటెక్ యూనివర్సిటీలో 500 మంది విద్యార్థులు చదువుతున్నారని (ఏడి) ఏప్రిల్ లో ఇవ్వవలసిన సెట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆలస్యం చేస్తూ ఉన్నారు, అంతేకాకుండా 2020,2021,2022, విద్యా సంవత్సరానికి సంబంధించిన 88 విద్యార్థులకు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ పర్మిషన్ లేకుండా అడ్మిషన్ చేయడం అత్యంత దారుణంమైన వ్యవహారమని షర్మిల అన్నారు అదేవిధంగా, రెగ్యులర్ ఫ్యాకల్, సొంత భవనాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఏడి సెట్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని

ప్రధానంగా గత ప్రభుత్వంలో తప్పిదం ఉన్నాయని అయినా ఈ ప్రాంత ఎంపీ స్పందించాలని అన్నారు, వైసీపీ ప్రభుత్వం జగన్ ప్రభుత్వం లో ఎన్ని తప్పిదాలు జరుగుతుంటే సొంత జిల్లాలోనే ఇలాంటి దారుణమైన పరిణామాలు ఉన్నాయని విద్యార్థులకు న్యాయం చేయాలని, అదేవిధంగా సి ఓ ఏ పై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తెలుగుదేశం ప్రభుత్వం హెచ్ఆర్డి మినిస్టర్ విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేకమైన చొరవ చూపి యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని అన్నారు యూనివర్సిటీ పై రాజకీయాలు చెయ్యొద్దని వైయస్సార్ పేరు అభ్యంతరమైతే ఏ జాతీయ స్వాతంత్ర నాయకుడి పేరు పెట్టిన మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఈ ప్రత్యేకమైన యూనివర్సిటీని జిల్లాలోనే ఉంచి అభివృద్ధి చేయాలని విద్యార్థులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేస్తున్నామన్నారు, విద్యార్థులకు పూర్తిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు మాజీ ఎమ్మెల్యే అంజద్ భాషా గారు మాట్లాడుతూ

విద్యార్థులు జరిగిన నష్టం పై

దేశాఖామంత్రి స్పందించాలని



కోరారు ఎంతవరకైనా పోరాటంలో విద్యార్థుల తరఫున పోరాడతామని

అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి వలరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్, వీరపోగు రవి, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు అకిరానంద్,బి తేజ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజ శేఖర్ రెడ్డి, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, విద్యార్థులు సాయి రెడ్డి,రామ్ మేఘసాయి,పవిత్ర?, సుష్మ,సుధీర్ సుధాకర్,ఆదిత్య, వసంత్, సింధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ శ్రీ ముదిగొండ ఈశ్వరయ్య 83వ జయంతి వేడుకలు

హైదరాబాద్, శుభోదయం న్యూస్: స్వర్గీయ శ్రీ ముదిగొండ ఈశ్వరయ్య 83వ జయంతి సందర్భంగా ఈరోజు బొగ్గు కుంట బీసీసీ భవనంలో నిర్వహించిన జయంతి ఉత్సవ సభలో బీసీల ఉన్నతి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే నడిచిన బాటలో పూలే గారిని తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేయించి ఎంతో మంది బీసీ విద్యార్థులకు మేలు చేసి తన సంస్థ ద్వారా స్కాలర్షిప్లను అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలో కాలేజీల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి ముదిగొండ ఈశ్వరయ్య గారి కుమారులు శ్రీ ముదిగొండ సతీష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేయడం జరిగింది



## పామిడి ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి- : సిపిఐ వీరభద్రస్వామి



గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 8 (శుభోదయం న్యూస్) : పామిడి ఆర్టీసీ బస్టాండ్ లో ఎన్నో సమస్యలు నెలకొన్నాయని సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ శర్మకు సిపిఐ నాయకులు వీరభద్ర స్వామి విన్నవించారు సోమవారం ఫామిలీ పట్టణంలో డిప్యూటీ కలెక్టర్ ను కలిసి ఆయన ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం

### దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం : సిపిఎం



గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 8 (శుభోదయం న్యూస్): తొమ్మిదో తారీఖున ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిపి ఎం నాయకులు పిలుపునిచ్చారు సోమవారం సిపిఎం కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షకుల కు వ్యతిరేకంగా పనిచేస్తున్నదని ఎందుకు నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం అన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూలై 8 (శుభోదయం న్యూస్): కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక లపై అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా జులై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వంఅవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి జులై 9 న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టాయన్నారు,కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు,కనీస వేతనం 26 వేలు



ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా అమలు జరగడం లేదన్నారు,అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు,కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నారు,కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు,ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు,సుప్రీం కోర్టు సూచన మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు,పర్మినెంట్ కార్మికులకు బకాయి ఉన్న డిఏ లు,సరెండర్ లీవ్స్ ఏన్క్యాష్ మెంట్లు వెంటనే ఇవ్వాలన్నారు, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు, ఆటో,హమాలీ,వీధివ్యాపారస్థులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలన్నారు,ఇతర డిమాండ్లపై జరుగు సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ సిఐటియు నాయకులు బి. శ్రీనివాసులు, మారుతి ప్రసాద్,జగ్గిలి రమేష్, ఎస్ కే యం భాష,ఫీర, తిమ్మప్ప సురేంద్ర, షబ్బీర్, రాము నాయక్, రంగనాయకులు, హరి, రవి,నాగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రజా ప్రతినిధుల సర్వసభ్య సమావేశం

నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు శుభోదయం న్యూస్: నెల్లూరు జిల్లా సైదాపురం మండల మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనము నందు గల సమావేశపు హాలు వద్ద సోమవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశము ప్రశాంతంగా ముగిసింది. మండలంలో ఎదుర్కొంటున్న సమస్యల పై నూతనంగా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల



గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది ఈ సమావేశమునకు మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు,కో–ఆప్షన్ సభ్యులు,జిల్లా ప్రాదేశిక సభ్యులు,గ్రామ పంచాయితీ సర్పంచ్ ల తో పాటు తహసిల్దార్ సుభద్ర,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,ఎంపీడీవో సిహెచ్ రవీంద్రబాబు,డిప్యూటీ ఎంపీడీవో నారాయణ,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,వ్యవసాయ అధికారిణి హైమావతి,ఏ.పి.ఓ సురేంద్ర బాబు, హౌసింగ్ ఏ.ఈ శ్రీను,పశు వైద్య అధికారి సుధీర్,విద్యుత్ శాఖ అధికారులు,వైద్య అధికారులు,వివిధ శాఖల మండల అధికారులు,ఎంపీపీ పెంచలమ్మ,పంచాయతీ కార్యదర్శులు,మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు నోట్ రమణారెడ్డి,సుబ్రమణ్య నాయుడు,అరగుంట ప్రసన్న కుమార్ రెడ్డి,కరణం శ్రీనివాసులు,గిద్దలూరు శ్రీనివాసుల నాయుడు,యోగి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నాగుల గూడెం గ్రామంలో ఘనంగా ఎంఆర్ పి ఎస్ వ్యవస్థాపక దినోత్సవం

జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ – జులై 7, (శుభోదయం న్యూస్):

జంగారెడ్డిగూడెం మండలం నాగుల గూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం మరియు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డపాటి పండు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగినది కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విస్సంపల్లి సిద్దు మాదిగ మరియు కనుమూరి లావణ్య తదితరులు ఎండ ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎస్సంపల్లి సిద్దు కేక్ కటింగ్ చేసి బొడ్డపాటి పండు కుతినిపించారు సందర్భంగా అక్కడ జరిగిన సమావేశంలో సిద్దు మాట్లాడుతూ ఇక్కడ ప్రస్థాపక దినోత్సవం మరియు జాతీయ నాయకులు కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందని తాను కూడా దానిలో భాగం పంచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు ఏబిసిడి వర్గీకరణ జరిపించడానికి కృషి చేసిన దేవుడు మందకృష్ణ



మాదిగ అని ఆయన అన్నారు రిజర్వేషన్ ఫలాలను మాదిగలు ప్రకారం అనుభవించాలని ప్రతి ఒక్కరు కూడా పిల్లలను చ దివించి ప్రయోజకులు అయ్యేలా చేయడానికి ముందుకు రావాలన్నారు పట్టణ అధ్యక్షులు బొడ్డపా టి పండు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వి సంపల్లి సిద్దు మాదిగ ఆధ్వర్యంలో తామంతా ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు ఇండ్లు ఇళ్ల స్థలాలు సమస్య బాత్రూం సమస్య గ్రామంలో ఎక్కువగా ఉందని సమిష్టి కృషితో సాధించుకుంటామని తెలిపారు తొలుత ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరిగినది కార్యక్రమంలో ఆర్ పి ఎస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకను జయప్రదం చేయండి

### -వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 8 (శుభోదయం న్యూస్) : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైయస్సార్ నాయకులు కార్యకర్తలు మంగళవారం వైయస్సార్ విగ్రహం వద్దకు భారీగా తరలిరావాలని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి పిలుపునిచ్చారు.

## శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలకు న్యాక్ గ్రేడ్



గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 8 (శుభోదయం న్యూస్): శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలకు నిర్దిష్ట విద్యా ప్రమాణాలుకు అనుగుణంగా ఉందనే కారణంతో ఇప్పుడున్న న్యాక్ గ్రేడ్ ను మరో ఐదు సంవత్సరాలు వరకు పొడిగిస్తూ, ఉన్నత విద్యాసంస్థల ప్రమాణాలను అంచనా వేసి గుర్తింపు ఇచ్చే ప్రభుత్వ సంస్థ ,నేషనల్ అసెస్ మేంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్( న్యాక్ )ఉత్తర్వులు ఇచ్చిందని కళాశాల కరస్పాండెంట్ శ్రీ కే. సీ. హరికుమార్, చైర్మన్ డి.ఏ మురళీకృష్ణ, కళాశాల సభ్యులు ఎంసీ బాలయ్య తెలిపారు . కళాశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, బోధనా విధానాలు, విద్యార్థులకు లభించే సౌకర్యాలు , కళాశాల నిర్వహణ ,నిర్దిష్ట ప్రమాణాలు కనుగుణంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేస్తూ న్యాక్ కార్యాలయం నుంచి కళాశాలకు ఇ మెయిల్ ద్వారా పొడిగింపు సమాచారం వచ్చింది అన్నారు. 2019, మార్చ్ నెలలో లభించిన న్యాక్ బి ప్లస్ గ్రేడ్, ఈ సంవత్సరం మార్చి నెల వరకు మాత్రమే ఉండేదని , దానిని ఇప్పుడు డిసెంబర్ 31, 2029 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కళాశాలలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే న్యాక్ గ్రేడ్ కళాశాలకు రెండోసారి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, కళాశాల న్యాక్ గ్రేడ్ పాయింట్ షీట్ ను వారు సోమవారం కళాశాలలో ఆవిష్కరించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన కళాశాలగా మరోసారి ఉండడానికి ఈ న్యాక్ గ్రేడ్ దోహదపడుతుందన్నారు. ఎంతోమంది విద్యార్థుల జీవన ప్రమాణాలను పెంచడానికి, వేదికగా నిలబడడానికి ఈ కళాశాల తోడ్పడుతుందని, ఈ సమయంలో ఈ గ్రేడ్ తిరిగి మళ్ళీ రావడం గర్వకారణంగా ఉందన్నారు .ఇందుకు సహకరించిన వారందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేసి ,అభినందనలు అందజేశారు. మరోసారి కళాశాలకు న్యాక్ గ్రేడ్ గుర్తింపు రావడానికి సహకారాన్ని అందించిన డాక్టర్ నటరాజ్ ను సత్కరించారు. వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అందరి సహకారంతోనే ఈ ఘనత సాధించామని, ఇది విద్యార్థుల భవిష్యత్తును మరింతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.గోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ .సురేష్ బాబు ,అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. నటరాజ్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలకు భారీగా తరలి రండి : వై వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జూలై 8 (శుభోదయం న్యూస్) : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిజయంతి సందర్భంగా మంగళవారంవైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రజల హృదయాలలో నిలిచిపోయిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వై వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు.





## మియాపూర్ ప్రజా షెల్టర్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ సమస్య

### అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం మార్గం చూపిన.. .బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



శేర్లింగంపల్లి నియోజకవర్గం/ మియాపూర్ (శుభోదయం న్యూస్ ప్రతినిధి – హేమాప్రియ): ప్రజా షెల్టర్ కాలనీకి ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ పైపులు చిన్న సైజులో ఉండటం వలన ఆ కాలనీకి ఆనుకొని ఉన్న పక్క కాలనీలా డ్రైనేజీని ప్రజాశెల్టర్ కాలనీలో కలపగా నిత్యం డ్రైనేజీ పొంగుతూ కాలనీవాసులు తాగే మంచినీటి సైతం కలుషితమై స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతూ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ దృష్టికి తీసుకురావడం జరిగింది.కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందిని చూసి పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను కోరుతూ ముందు చూపు లేకుండా ఇష్టానుసారంగా డ్రైనేజీ వ్యవస్థను దారి మళ్ళించి ఇతర కాలనీల మీద వదిలేసి చోద్యం చూస్తున్న అధికారులను నిలదీస్తూ రెండు మూడు రోజుల్లో ప్రజా షెల్టర్ కానీవాసుల సమస్యను పరిష్కరించాలని జిహెచ్ఎంసి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అధికారులను రవి కుమార్ యాదవ్ గారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శివారెడ్డి, శంకర్, కిరణ్,విజయ్ వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డమ్మ నాయకులు రాఘవేంద్రరావు, లక్ష్మణ్, మాణిక్, రాజేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్, శివరాం,రామకృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి,ప్రశాంత్, నాగూర్ వల్లి, రాము, పట్టాభిరామ్, మొదలగు వారు పాల్గొన్నారు

## 14 ఎర్ర చందనం దుంగల పట్టివేత, ముగ్గురు స్మగ్లర్ల అరెస్ట్



సిద్ధవటం, మండల విలేకరి – జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): లంక మల్ల అభయారణ్యంలో 14 ఎర్రచందనం దుంగలు లభించినట్లు అటవీశాఖ అధికారి కళావతి పేర్కొన్నారు వీరిలో ఒక వ్యక్తి పరారైనట్లు తెలిపారు అతని కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపడుతున్నామని అటవీశాఖ అధికారి తెలిపారు. అటవీ శాక సిబ్బంది. పట్టు బడ్డ ముద్దాయిలను తిరుపతి కోర్ట్ లో హాజరు పరచి నట్లుఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలిపారు.

## 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా..... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు జెండా పండుగ వేడుకలు

హత్నూర, (శుభోదయం న్యూస్): 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు జెండా పండుగ వేడుకలు



ఈరోజు హత్నూర మండలంలోని మల్కాపూర్ గ్రామం హత్నూర మంగాపూర్ వివిధ గ్రామాలలో జెండా పండుగ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 31వ ఉద్యమ ప్రస్థానంలో ఎమ్మార్పీఎస్ సాధించినటువంటి విజయాలు మరియు ఎన్నో కష్టాలు ఎన్నో ఒడిదుడుకులను జాతి కోసం అమరులైనటువంటి అమరవీరులను స్మరించుకోవడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్తులో అన్నగారు ఎలాంటి పిలుపునిచ్చిన అన్ని వర్గాలను కలుపుకొని కార్యచరణ ముందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సాయిలు మాదిగ, హత్నూర మండలం ఇంచార్జ్ మొగులయ్య మాదిగ, ఎంఎస్పి మండల నాయకులు సత్యం మాదిగ, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ, కొన్నాళ్ల రాజు, చింతలచెరువు గ్రామ అధ్యక్షులు రాజు,మల్కాపూర్ గ్రామ అధ్యక్షులు ఎర్రల్ల విష్ణు, రవి, శేఖర్,ఎంఎంఎస్ మహిళా నాయకురాలు సుజాత, మంగాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ మాదిగ, యాదగిరి మాదిగ, గ్రామ సర్పంచ్ యాదయ్య,రమేష్, నర్సింలు, గ్రామ ప్రజలు హత్నూర ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఏపీ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యురాలుగా..... వన గొంది విజయలక్ష్మి నియామకం

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు జులై 8 (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యురాలుగా తనను నియమించినట్లువన గొంది విజయలక్ష్మి పేర్కొన్నారు ఈ మేరకుఅధిష్టానం నుంచి ఉత్తర్వులు అందినట్లు ఆమె వివరించారు ఈ సందర్భంగా వన గొంది విజయలక్ష్మి మాట్లాడుతూ బిజెపి పార్టీలో తన కృషిని గుర్తించి ఈ బాధ్యతలను ఇచ్చినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేర్యాల నిర్వహిస్తానన్నారు ప్రజా పంపిణీ వస్తా సమర్థవంతంగా పనిచేయడానికి నా వంతు సహకారం అందిస్తానని సందర్భంగా తెలిపారు



# మహానేత సరిరారు నీకెవ్వరు

**నేడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి**

గుంతకల్లు ప్రతినిధి పల్లెరామాంజనేయులు జూన్ 8 (శుభోదయం న్యూస్) : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజసానికి ఇచ్చిన మాట తప్పని నేతగా రాష్ట్ర ప్రజల మన్ననలు అందుకున్న గొప్ప నేత ఆయన ప్రజా పరిపాలన మహర్దశకు చేరుకున్న ది విద్యుత్ చార్జీలు పెరిగి ఎందరోరైతన్న లుఆత్మహత్యలు చేసుకున్న నేపథ్యంవిద్యుత్ చార్జీలు పెరిగి చార్జీలను చెల్లించలేక పంట పొలాలు ఎండిపోయ నాదృశ్యాలనుతన పాదయాత్రలో కల్లారా చూసాడు అందుకే అధికారం చేపట్టిన వెంటనే తన తొలి సంతకాన్ని రైతులకు ఉచిత విద్యుత్ పై పెట్టారు మరోపక్క పేద మధ్య తరగతి ప్రజల కష్టాలను తన పాదయాత్రలో చూసి తల్లడిపోయాడు తన మొదటి సంతకం రైతులకు ఉచిత విద్యుత్ పైనే తాను సంతకం చేస్తానని ఆనాడు మాట ఇచ్చి ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే తన తొలి సంతకాన్ని ఉచిత విద్యుత్ పై పెట్టారు అప్పటినుంచి ఇప్పటివరకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడు అన్న నానుడి రాష్ట్ర ప్రజల మనసుల్లో ఉండిపోయింది తానున్న ఐదు సంవత్సరాల అధికారంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేసి వారు డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఐఏఎస్ ఐపీఎస్ లుగా ఎదిగిన తీరు అందరికీ గుర్తు ఉన్నది మరోపక్క కార్పొరేట్ ఆసుపత్రులలో పేదలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అత్యున్నతమైన వైద్య సేవలను కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందించిన ఘనత వైయస్ కే చెందుతుంది వేలాదిమంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు కూడా ఆయన ఉచితంగా చేయించారు ఇందిరమ్మ గృహాలను లక్షలాదిగా నిర్మించి పేదలకు సొంతింటి కలలను నెరవేర్చారు ఆయన అకాలమరణం రాష్ట్ర ప్రజలను కృంగదీసింది ఒక్కరి కాదు ఇద్దరు కాదు వందలాదిమంది ఆయన మరణం జీర్ణించుకోలేక దుఃఖాన్ని దిగమింగలేక గుండె పోటు బారినపడి మృత్యుపాలయ్యారు భారతదేశ చరిత్రలో ఓ ముఖ్యమంత్రి మరణిస్తే ఎంతోమంది ఆ బాధను తట్టుకోలేక మరణించడం దేశ చరిత్రలోనే ఇంతవరకు జరగలేదు ఓమహానేత అంటూ ప్రజలు ఇప్పటికీ ఆయనను తలుచుకుంటూనే ఉన్నారు దటీజ్ వైయస్సార్ ద లెజెండ్ లీడర్ ఆఫ్ ఏపీ





## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం - పాల్గొన్న ఎరిక్షన్ బాబు నాదెండ్ల బ్రహ్మం



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్) : యర్రగొండపాలెం పట్టణంలోని 18, 19వ బూత్ పరిధిలో స్టేట్ బ్యాంక్ వెనుక బజారులో సుపరిపాలనలో తొలి ఏడాది సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మరియు పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు... కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## జాతీయ రహదారి విస్తరణ భూముల కేటాయింపుల్లో రెవెన్యూ అధికారుల చేతివాటం పై విచారణ జరపాలి : సిపిఐ

నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):
బ్రహ్మంగారిమఠం మండలంలో ఎన్హెచ్-67 మరియు గ్రీన్ఫీల్డ్ హైవే జాతీయ రహదారుల కోసం రెవిన్యూ పరిధిలోని భూముల కేటాయింపుల్లో రెవిన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ......బి.మఠం మండలం లోనీ ఇటు రేకులకుంట నుండి నందిపల్లే వరకు అటు మల్లేపల్లి గ్రామ రెవెన్యూ పొలాల్లో పదుల సంఖ్యలో భూములు ఇచ్చారని ఆ భూముల్లో ఆయా సచివాలయాల పరిధిలోని సర్వేయర్లు వీఆర్వోలు ప్రభుత్వ ఆస్తులకు సైతం దొంగ రికార్డులు పుట్టించి కోట్ల రూపాయలు దన్నుకున్నారని ఆయన ఆరోపించారు. కొంతమంది రాజకీయ నాయకులతో కుమ్మక్కై రెవెన్యూ అధికారులు ప్రభుత్వ సొమ్మును మరియు దళితుల భూములు మాయం చేసి నాయకులకు డబ్బులు దోచిపెట్టడంలో చేతివాటం ప్రదర్శించారని వీరి పైన అనేక ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకోవడంలో జిల్లా రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని వారన్నారు. మండలంలోని సర్వేర్లు మరియు విఆర్ఓ లపై ఏసీబీ వారిచే విచారణ జరిపిస్తే వారు విధుల్లో చేరకముందు వారి ఆస్తి ఎంత? విధుల్లో చేరినప్పటిన్నుండి నేటి వరకు వారి ఆస్తి ఎంత? విచారణ జరిపితే అసలు నిజాలు బయటికి వస్తాయని ఆయన పేర్కొన్నారు. సర్వేయర్లు లక్షల రూపాయలు సంపాదించారని కొంతమంది భూ హక్కుదారులకు సైతం డబ్బులు పడకుండా రాజకీయ నాయకుల ఖాతాల్లో వేపించి కమిషన్ రూపంలో లక్షల్లో సంపాదించారని దీనిపైన తప్పనిసరిగా ఏసీబీ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కమిషన్లకు కక్కుర్తి పడి వందల ఎకరాల్లో దొంగ అన్లైన్లు, దొంగ రికార్డులు సృష్టించడంలో మండలంలోని వీఆర్ఏ నుండి తాసిల్దార్ వరకు అందరూ తమదైన శైలిలో పాత్ర పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు.కాబట్టి మండలంలో రెవెన్యూ కార్యాలయం లో పనిచేస్తున్న విఆర్ఎ నుండి తహశీల్దార్ వరకు అందరి ఆస్తులపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చేజర్ల రవి,నాయకులు నరసయ్య,సత్యంలు పాల్గొన్నారు.

## రక్తదాన దాతలకు అభినందనలు..



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: కావలి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నరక్తదాన శిబిరాలకుఎక్కువసార్లు బాధ్యతలుతీసుకొనిరక్తాన్ని సేకరించడంలో సహకరించినందుకుగాను,బోగోలు మండలంరామస్వామిపాళానికి చెందినఆల్ఇండియాహ్యూమన్ రైట్స్ సొసైటీజిల్లాసహాయ కార్యదర్శిబత్తులరవిచంద్రను కావలినియోజకవర్గం శాసనసభ్యుడుదగుమాటివెంకట కృష్ణారెడ్డి,రెవెన్యూడివిజనల్ అధికారివంశీకృష్ణసోమవారం ఉత్తమసోషల్ వర్కర్ గా అవార్డునుప్రధానంచేశారు.తనకు లభించినగుర్తింపుతన బాధ్యతలనురెట్టింపుచేసిందని,ఈ సందర్భంగాతనకుఅవార్డు రావడానికిసహకరించిన వారందరికీపేరుపేరునా ధన్యవాదాలుతెలుపుతున్నట్లురవిచంద్రతెలిపాడు.

## లింగసముద్ర మండలంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ





లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కె సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలం జంపాల వారి పాలెం, పెంట్రాల మరియు గంగపాలెంగ్రామంలో ఎమ్మార్పీఎస్31 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఐజాక్ ముత్తు మనోహర్ సురేష్ వీరాస్వామి గురు మధు కిరణ్ ముసయ్య మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బోగోలులో ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బిట్రగుంట (శుభోదయం న్యూస్) :
బోగోలు మండలంలోని చెంచులక్ష్మీపురం,అక్కరాజువారి కండ్రిక,బేతనిపేటగ్రామాలలో సోమవారం31వఎంఆర్పిఎస్ ఆవిర్భావదినోత్సవవేడుకలను జెండాఎగురవేసిఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లాఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లుమాదిగ,కార్యదర్శి జయరాజుమాదిగలను శాలువాలతోసత్కరించారు. అనంతరంవారుమాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని30ఏళ్ల క్రితంజూలై7వతేదీనపద్మశ్రీడాక్టర్ మందాకృష్ణమాదిగప్రారంభించి అనేకసంవత్సరాలుగాఆయన చేసినకృషిఫలితం,ఈనాడుఎస్సి వర్గీకరణసాధించడం జరిగిందన్నారు.ఎమ్మార్పీఎస్ ఆవిర్భావదినోత్సవంసందర్భంగా దేశవ్యాప్తంగాదళితసంఘాలు పండుగవాతావరణంలోఆవిర్భావదినోత్సవాన్నిజరుపుకోవడం జరుగుతుందన్నారు.పై కార్యక్రమంలోమండలనేతలు బుద్ధయ్యమాదిగ,రాదయ్య మాదిగ,జక్రయ్యమాదిగ తదితరులుపాల్గొన్నారు.

## వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా ఏ కుల రాజేశ్వరి రెడ్డి నియామకం



సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): కడప జిల్లాలోని సిద్ధవటం మండలం,(రాజంపేట నియోజకవర్గం) కు చెందిన , వైయస్సార్సీపి సీనియర్ మహిళా నేత ఏకుల రాజేశ్వరి రెడ్డి ని వైఎస్ఆర్సీపి రాష్ట్ర మహిళ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారు. వైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కమిటీ నుంచి నియామక ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనకు రాష్ట్రస్థాయిలో పదవి రావడానికి ముఖ్యకారకులు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి , రాజంపేట ఎంపి పి వీ మిథున్ రెడ్డి , వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి సహకారం కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అన్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి అప్పగించిన ఈ పదవికి న్యాయం చేస్తానని ఆమె తెలిపారు. మహిళల సమస్యలపై వైఎస్ఆర్సిపి తరపున తాను ఎటువంటి ఉద్యమానికైనా, పోరాటానికైనా సిద్ధమనేని తెలిపారు. మహిళలకు అండగా ఉంటూ వారికి సేవలు చేసుకునే భాగ్యం పార్టీతరపున కల్పించినందుకు వైయస్సార్ సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేకంగా రుణపడి ఉంటానన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలపై ఉద్యమించండి - సిపియం



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: లేబర్ కోడ్ రద్దు, అంగన్వాడీలకుకనీస వేతనాలు, మినీఅంగన్వాడి కేంద్రాలనుమెయిన్ అంగన్వాడీలుగా మారుస్తూ జీవోల జారీపై ఈనెల9న సి.ఐ.టి.యు నిర్వహిస్తున్న
సమ్మెను జయప్రదం చేయాలని,ఆయావర్గాలకుసిపిఎం మండలశాఖపిలుపునిచ్చింది.ఈ సందర్భంగాసోమవారంసిపిఎం పార్టీకార్యాలయంలోవారు మాట్లాడుతూకేంద్రంలోబి.జె.పి పార్టీబలంఅంతకంతకు తగ్గుతున్నప్పటికీ,ప్రైవేటీకరణ విధానాలనుమాత్రంవేగంగా అమలుజరుపుతోందని,కార్పోరేట్ సంస్థలకురెడ్ కార్పెట్ పరుస్తూ కార్మికులహక్కులను కాలరాస్తుందని,పైవిధానాలకు నిరసనగాకార్మికులందరూఏకమై పెద్దఎత్తునఉద్యమించాల్సిన అవసరంఉందన్నారు.పై కార్యక్రమంలోతుమ్మలవెంకయ్య, చల్లనరహరి,అహ్మద్ భాషా,పి.ప్రసాద్,మహమ్మద్ కాజల్,కార్తీక్ తదితరులుపాల్గొన్నారు

## మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పంద కార్మికులకు వేతనాలు పెంచాలి : ఏఐటీయూసీ

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్): రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి గారికి వినతి పత్రం, రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదని వరు అన్నారు మున్సిపాలిటీలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే జీవో



ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచి ఇవ్వాలని కోర్టు నిర్ణయాల మేరకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసరాజు నరసింహులు నరసయ్య ఆదినారాయణ దేవా వై వెంకటరమణ హరి శ్రీనివాసులు తదితర కార్మికులు పాల్గొన్నారు

## ఘనంగా ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎం ఆర్ పి ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దోర్నాలలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు సింగా ఎర్రభూషి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక ముఖ్య అతిథిగా హాజరై ఎం ఆర్ పి ఎస్ నూతన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజును



పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలంలోని ఎం ఆర్ పి ఎస్ నాయకులు, మాదిగ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి పట్టెం, శంకర్.....

రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్)రేగొండ మండల కేంద్రానికి చెందిన పోడేటి చిన్న సమ్మయ్య అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యలను పరామర్శించి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పాఠానికి నివాళు అర్పించి వారి కుటుంబానికి 2000 ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ పట్టెం శంకర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రేగొండ మండల యూత్ అధ్యక్షుడు కోయిల క్రాంతి,యూత్ నాయకులు పున్నం ప్రవీణ్, పారునందుల రమేష్,మనోజ్ మరియు పోడేటి రవి,రాజయ్య,శ్రావణ్,అఖిల్,అశోక్, శంకర్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెండా పండుగ



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పుట్టి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31 వ సంవత్సరం అడుగిడుతున్న సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్ ఆధ్వర్యంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పటాకులు కాల్చి సంతోషాన్ని వ్యక్తపరిచారు ఇట్టి కార్యక్రమంలో మండల ఇన్చార్జ నల్ల స్వామి మాదిగ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి కందుల అంజయ్య పల్లెర్ల నరసింహ గొల్ల అరుణ్ బూడిద భాస్కర్ దుబ్బ శ్రీకాంత్ పోలెపాక గణేష్ పల్లెర్ల మనోజ్ పల్లెర్ల కిరణ్ పల్లెర్ల సాంబశివుడు గొల్ల రుషి నల్ల పరుశురాములు సుక్క బిక్షపతి మైసొల్ల మచ్చగిరి దుబ్బ లింగం వేముల లక్ష్మయ్య వేమన తదితరులు పాల్గొన్నారు.

## పని గంటల పెంపు జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలి --ఏఐటీయూసీ

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కార్మికుల శ్రమను దోచుకోవడానికి 8 గంటలు ఉన్న పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ తీసుకువచ్చిన జీవో నంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలో జరిగిన ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం సల్వాద్రి రవీందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, లేబర్ కోడ్ అమలులో భాగంగా జీవో నెంబర్ 282 ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8 గంల పనివిధానం రద్దు చేసి10 గంటల పని విధానం అమలు చేయాలని విడుదల చేసిన జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలని అయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ కార్మిక వర్గం పై తన మార్క్ రాజకీయాల్ని చూపిస్తున్నారని ఇది దుర్మార్గమైనటువంటిది చర్య అని,సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం అమలకు నోచుకోలేదని అన్నారు.నెలకు 26,000 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని,ఉద్యోగ భద్రతతో పాటు అందరికీ ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్,మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు పోలేపాక యాదయ్య,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐటీయూసీ మండల బాధ్యులు సల్వాద్రి రవీందర్,ఆటో యూనియన్ అధ్యక్షులు కనకబోయిన ఆంజనేయులు,సిపిఐ నాయకులు బోడిగే సుదర్శన్,కూరెళ్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సొంత భూములు అమ్ముకొని ఊరు బాగోగులు చూసుకున్న కోట రాజలింగు

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్):
నెన్నెల మండలం గుండ్ల సోమరం గ్రామపంచాయతీ కోట రాజలింగు గ్రామ ప్రాంతంలో ఉన్నటువంటి రోడ్లు, కాలువలు, గుడి,బడి అభివృద్ధి చేస్తున్నటువంటి కార్యక్రమాలలో ఆయన వంతు గ్రామస్తులకు సేవలు అందిస్తున్నరూ
గుండ్ల సోమారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన నుంచి కోట రాజలింగు అనేకమైన గ్రామ అభివృద్ధి పనులు ప్రారంభించారు చల్లూరి పాఫ ఇంటి నుండి 100 మీటర్ల దూరం బీమ్ రావు చేను మూలవరకు సీసీ రోడ్డు వేసినారు దుర్గం శంకర్ ఇంటి నుండి 100 మీటర్ల దూరం బోర్లకుంట దుర్గయ్య పొలం వరుకు సీసీ రోడ్డు వేయించాడు దుర్గం భీమ్ రావు ఇంటి దగ్గర ఉన్న మంచి నీళ్ళ బోరు పెంపు నుండి 100 మీటర్ల దూరం చెరువు నుండి వచ్చె కెనాలి దాకా మురికి కాలువ కట్టిచినాడు
ఆరెపెల్లి దుర్గయ్య పెరడు నుండి 100 మీటర్ల దూరం మషాన వాటీక వాగు దనుక సీసీ రోడ్డు వేసినాడు దుర్గం రవి ఇంటి నుండి 100 మీటర్ల దూరం హథవనం దగ్గెరా చల్లూరి వెంకటేష్ చేను వరకు సీసీ రోడ్డు గుండ్ల సోమారం గ్రామ దేవత ఊరు పోచమ్మ గుడి సొంత డబ్బుతో కట్టించాడు అదేవిధంగా గుండ్ల సోమారం గ్రామమలో అభయ ఆంజనేయ స్వామి గుడి కట్టుటకు పది ఏండ్ల క్రితం జరిగింది. ఉసిక కొట్టుకునే ట్రాక్టర్ల ఓనర్లు ట్రిపుకు వందచొపు ఇచ్చిన విరాలతో జమ అయిన డబ్బు లతోని అబ్బాయ ఆంజనేయ స్వామి గుడి కట్టుటకు(టీఆర్ఎస్) పార్టీ ప్రభుత్వం గ్రామ అది కారులు గ్రామ సర్పంచ్. గ్రామ నివాసి నెన్నెల మండలం జెడ్పీటీసీ ఈ పెద్ద మనుషులు గుడి కట్టుటకు మొదలు పట్టి ఎటు కాకుంట ఒదిలి పెటారు గుడి కట్టక పూర్తి చెయక ఒదిలి పెట్టి 10 సంవత్సరాలవుతున్నది అభయ ఆంజనేయ స్వామి గుడి మొదొలు పెట్టి ఒదిలి పెట్టినా పడేరావు ఉన్న గుడి అనుమాన్ దీక్ష పట్టి మాలు వేసిన భక్తులు కోట రాజలింగు బక్తుల బజనకు వచ్చినా సుబసందర్బంలో
అనుమాన్ దీక్ష పట్టి మాలలు వేసిన భక్తులంతా కోట రాజ లింగు నీవు ఈ గుడి కట్టాలి కోరుకున్నారు అపుడు అభయ ఆంజనేయ స్వామి గుడి కట్టుటకు కట్టుతానని మాట ఒప్పుకున్నాడు.మాటకు కట్టుబడి గ్రామ ప్రజల సమక్షంలో గుడి కట్టుటకు ఒపుకోని గుడి చేర్మేన్ గా ఎన్నికైనారు చేర్మేన్ తోపాటు వైస్ చైర్మన్ శెలువటి కారి సతెనారాయణ,ప్యాగ ప్రభాకర్,దుర్గం



భాపు దుర్గం పోశం,దుర్గం రాజలింగు ఈఅయిదుగురు కోటరాజలింగుకి సరిబలంగా గుడి కట్టుటకు డబు పెడతమని ముందు కచిన పున్యా దాతలు గుడి కట్టుతున్నాము ఈ3 నెలలో పతిష్టాపనా చేయుటకు పూర్తి కావచ్చు నని బావిస్తున్నామూ అదేవిధంగా గుండ్ల సోమారం గ్రామ పంచాయతీ పిల్లలు చదువుకునే స్కూలుకు పది ఏండ్ల నుండి బీఅరెఎస్ పార్టీ ప్రభుత్వం గ్రామ పంచాయతీ పరిపాలించిన పాలకులు గ్రౌండ్ హాల్ కట్టలేదు అదికూడా కోట రాజలింగు(ఎన్ ఆర్ ఎస్) వరుకు 700000 లక్షలది పరహార్ గోడా కట్టుతున్నాడు ఈస్కూల్ కట్టుటకు కొన్న భూమికి 10ఏండ్ల నుండి ఈభూమి అమ్మిన అనికి కొన్న దానికి డబ్బులూ కట్టలేదు,ఇప్పుడు బూమి అమ్మిన అనికి కోట రాజలింగు 20000 వెయిలు ఇచ్చినాడు హెడ్ మాస్టర్ బానయ్య సార్ పిలల తండ్రుల నుండి 30000 వెయిలు అడిగి తీసుకుని వచ్చినవి కలిపి 50000 వెయిలు ఇచ్చినాడు ఈమాదిరిగా గుండ్ల సోమారం గ్రామ పంచాయతీ వెవస్తా 10 ఏండ్ల నుండి కుంటుపడి ఉన్నదాని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన నుంచి కోట రాజలింగు అభివృద్ధి కార్యక్రమాలు పనులు చేస్తూ న్నాడు గ్రామ ప్రజలు సంతోషపడుతున్నారు
ఈలాంటి వెక్తిని సర్పంచ్ గా గెలిపించుకుంటే తప్పేముంది తప్పకుండా గెలిపించుకోవాలి,
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతినిధులు ఎమ్మెల్యే వినోద్ సార్ కాని ఎంపీ వంశీ కృష్ణ సార్ కాని బొగ్గు గనుల కార్మిక శాఖ మంత్రి వర్యులు వివేక్ సార్ కాని కోట రాజలింగుకి అవకాశం సర్పంచ్ క్యాండేట్ గా నేమించాలనికకోరుతున్న గ్రామస్తులు.

# దండోరా ఉద్యమానికి నేటికీ 31 సంవత్సరాలు

### కలకొడిమ గ్రామంలో ఘనంగా దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా విచ్చేసి దండోరా జెండాని ఆవిష్కరించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

వైరా, 07 జులై, శుభోదయం న్యూస్ : తల్లాడ మండలం కలకొడిమ గ్రామంలో దండోరా 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జెండాను ఆవిష్కరించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ దళితరత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు
అనంతరం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం యావత్ మాధవి జాతి ఉప కులాలను కలుపుకొని దశలెవరి ఉద్యమాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధించుకుందాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కనుక్కునంగా రాబోవు రోజుల్లో రాజ్యాధికార దిశగా అందరం పైనుంచి మనకు రావాల్సిన హక్కులు రాజకీయ చైతన్యం ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగా రిజర్వేషన్లు అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మల్లెచకుండా మా నిధులు మా వాడల అభివృద్ధికి ఖర్చు చేయాలని అలాగే 400 నుండి 500 ఉన్న దళితవాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని తెలంగాణ మాదిగ కుల దండోరా నిరంతరం దళితుల పక్షాన ఉండి పోరాటం చేస్తుందని అందరం ఐక్యతగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని చెప్పి పిలుపునిచ్చారు



ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఆదూరి బాలకృష్ణ ఆదూరి రామారావు మాజీ దాసు రావు ఎంపిటిసి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ ఆదూరి ఏసు పుల్లయ్య బ్రహ్మం మైనర్ బాబు జమలయ్య గ్రామ పెద్దలు మహిళలు భూదేవమ్మ బుచ్చమ్మ రాములమ్మ రేణుక శారద యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసినారు దండోరా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన కలకొడిమ గ్రామ కమిటీ ముఖ్య అతిథిగా విచ్చేసి దండోరా జెండాను ఎగరవేశారు.

# బునాది గాని కాలువ పనులు త్వరగా పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి-సిపిఎం

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సిపిఎం శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి మాట్లాడుతూ పులిగిల్ల గ్రామంలో బునాది గాని కాలువ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు పులిగిల్ల గ్రామంలో వ్యవసాయం సాగు చేయడానికి నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు బునాది గాని కాలువ ద్వారా పులిగిల్ల గ్రామాన్ని రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.పులిగిల్ల నుండి కేర్చుపల్లి వలిగొండ రోడ్డును వేయాలన్నారు అదేవిధంగా గత ఆరు సంవత్సరాల నుండి ఆసరా,వృద్ధాప పింఛన్లు పెండింగ్లో ఉన్నాయి వెంటనే ప్రభుత్వం విడుదల చేసి అర్హులందరికీ పెన్షన్లు అందించాలన్నారు మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పులిగిల్ల గ్రామంలో జనాభా ఆధారంగా ఇండ్లను అధిక సంఖ్యలో మంజూరు చేయాలన్నారు, అదేవిధంగాఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో అత్యంత యువత ఉన్నందున ఆటలు ఆడేందుకు క్రీడా ప్రాంగణం స్థలం లేక ఇబ్బంది ఉన్నందున క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలన్నారు మరియు పులిగిల్ల గ్రామానికి యువత చదువుకోవడానికి కోసం గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్నారు, మరియు ఎస్సీ కాలనీ వాసులకు స్మశాన వాటిక,వాటర్ సౌకర్యం కల్పించాలన్నారు, అలాగే కంచనపల్లి పులిగిల్ల రోడ్డు చేపట్టాలని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కి వినతిపత్రం అందజేసి తెలిపారు,ఎమ్మెల్యే కుమార్ అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి రానున్న రోజుల్లో ఈ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వడ్డమాన్ వెంకటయ్య వేముల చంద్రయ్య డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ మధు సిపిఎం నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి వేముల అమరేందర్ మారబోయిన ముత్యాలు బొడ్డు రాములు దెయ్యాల నరసింహ వేముల ప్రవీణ్ సందెల సాయిలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినుల రాస్తారోకో

ఎల్లారెడ్డి, శుభోదయం న్యూస్:
ఎల్లారెడ్డి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్నంలో పురుగులు వస్తున్నాయని ఆరోపిస్తూ.. విద్యార్థినులు సోమవారం ఎల్లారెడ్డి-బాన్సువాడ రహదారిపై రాస్తారోకో చేసారు. పురుగుల విషయంపై ప్రిన్సిపల్, అధ్యాపకుల దృష్టికి తీసుకెళ్ళిన వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆందోళన చేశామన్నారు. రాస్తారోకోతో వాహనాలు ఆగిపోయాయి. ఎల్లారెడ్డి తహసిల్దార్ ప్రేమ్ కుమార్ వచ్చి ఇచ్చిన హామీతో రాస్తారోకో విరమించారు.

# బూతు లెవెల్ ఆఫీసర్స్‌కి శిక్షణ తరగతులు

### -ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై శిక్షణ

### -పాల్గొన్న మండల తహసిల్దార్ బాలరాజు



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) జూలై 7: వర్గల్ మండలం గౌరారం రైతు వేదికలో తహసిల్దార్ బాలరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని బూత్ లెవెల్ ఆఫీసర్స్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలరాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి కచ్చితంగా ఓటు హక్క ఉండాలని ఓటు జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉంటే సరి చేసుకోవడానికి ఇంటింటి సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో విచారించి పగడ్బందీగాఉండేటట్లు చూసుకోవాలన్నారు ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ పాత్ర చాలా ముఖ్యమైనదని. బూతు స్థాయిలో ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి పారదర్శకతను చాటుకోవాలన్నారు తమ విధులను సరిగ్గా నిర్వహించడం వలన ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై నమ్మకం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ట్రైనర్ రామకృష్ణారెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత బైక్ మెకానిక్ కోర్సులో ఉచిత శిక్షణ



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ, యువతి, యువకులకు ఆటోమొబైల్ రంగంలో ఉద్యోగ అవకాశాల కల్పనకై, ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) ఎస్సీ, ఎస్టి, బీసీ, మరియు మైనార్టీ, వర్గాల వారికి ఆటోమేటివ్, టు వీలర్, (ట్రేడ్ మెకానిక్) కోర్సులో ఉచిత వసతితో కూడిన శిక్షణతో పాటు ఎన్ ఎస్ డి సి, %డ% ప్రథమ్ జాయింట్ సర్టిఫికెట్ ఇచ్చి ఆటోమోటివ్ ఇండస్ట్రీ లో టెక్నీషియన్ గా 100% ఉద్యోగ, అవకాశం కల్పించడం జరుగుతుంది. జూలై నెలలో కొత్త బ్యాచ్ కోసం ఉచిత అడ్మిషన్ జరుగుచున్నవి, కావున ఆసక్తిగల అభ్యర్థులు ఈ వృత్తి విద్యా కోర్సులో శిక్షణ పొంది ఉద్యోగ అవకాశం పొందగలరని మనవి. ఈ ట్రైనింగ్ కోసం అభ్యర్థికి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు గల యువతి యువకులు అర్హులు మరియు పదో తరగతి, ఇంటర్, డిప్లమా, మరియు డిగ్రీ (ఏదైనా పాస్/ఫెయిల్) విద్యార్థులు అర్హులు అడ్మిషన్ కొరకు ఆధార్ కార్డు, వారి యొక్క స్టడీ మేమో జిరాక్సులు, రెండు పాస్ ఫోటోలు తీసుకు రాగలరు. 100 సీట్లు కలవు ఆసక్తి గలవారు . ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు బాబు మైస (మెంటర్) 9014697041

# నస్పూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శుభోదయం న్యూస్, మంచిర్యాల జిల్లా ప్రతినిధి: నస్పూర్ కేంద్రంలో గల ఎమ్మార్పీఎస్ జెండాని ఆవిష్కరించిన అనంతరం మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి ఒక్కరి ఒక్కరు తినిపించుకోవడం జరిగింది. 1994 జులై 7న ప్రారంభమైన ఎమ్మార్పీ సంఘం వివిధ జిల్లా మండల గ్రామాలకు విస్తరించి అనేక ఉద్యమాలకు మాదిగ గూడాలో కేంద్రం కావడం జరిగింది. సమాజంలో ఉన్న అనేక అసమానవుతున్న రూపుమాపడం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు చేయడం జరిగింది ఆ పోరాటాల ఫలితమే ఈరోజు సమాజంలో మాదిగ జాతికి దక్కిన గౌరవంగా చెప్పుకోవచ్చు అంతేకాకుండా అన్నదాత వర్గాల ప్రజల కోసం సమాజంలో ఉన్న పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకం కోసం వితంతువుల వికలాంగుల పింఛన్లు పెంపుదల కోసం రేషన్ కోట పెంపుదల కోసం అడ్రస్ కి చట్టాన్ని యధావిధిగా కాపాడుకోవడం కోసం ఇలా సమాజంలో అనేక పోరాటం చేసి విజయం సాధించిన ఘనత ఎమ్మార్పీస్ ఉద్యమానికి మందకృష్ణ మాదిగ గారికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా అంటరాని కులంగా సమాజం చూసిన ఆ రోజుల్లో ఆ కులానికి గౌరవాన్ని తీసుకొచ్చి దేశ ప్రధాని వచ్చి వాళ్ళ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పే వరకు పోరాటం చేశారని మాదిగల పోరాటం ఎంత బలమైనదో అర్థం చేసుకోవాలి. సమాజంలో ఎవరికి అన్యాయం జరిగిన వారి న్యాయం కోసం పోరాటం చేసింది కేవలం దండోరా ఉద్యమం మాత్రమే అని సమాజం మొత్తం తెలుసుకోవాలి అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో




దండోరా పాత్ర కీలకమైందని ఈ సమాజం మర్చిపోవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి గద్దల బానయ్య, కో ఇంచార్జ్ అట్కాపురం రాయమల్లు, నస్పూర్ అధ్యక్షులు బచ్చల రమేష్, ఉపాధ్యక్షులు, కొయ్యల శేఖర్, ప్రధానకార్యదర్శి,, కొయ్యల జీవన్. కార్యవర్గ సభ్యులు మాడుగుల రాజం, ఎలుకటూరి రాజలింగు, ఇరికల్ల స్వామీ, ఇరికిల్ల శ్రీకాంత్, ప్రణయ్, వికాస్ పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పాలనలో రైతు కంట కన్నీరు.

**-సాగునీరు అందించక రైతులను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కార్**

**-కన్నెపల్లి పంప్ హౌజ్ నీటిని ఎత్తిపోసి పంటపోలాలకు సాగునీరు అందించాలి**

**-రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**

రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్):కాంగ్రెస్ పాలనలో పంట పోలాలకు సాగునీరు అందక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు.రేవంత్ సర్కార్ రైతులను అరిగొస పెడుతూ వారి కళ్లలో కన్నీరు నింపుతున్నారని కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి నీళ్లను ఎత్తిపోసి పంటపోలాలకు సాగునీరు అందించాలని లేదంటే నీల్ల కోసం మరో ఉద్యమం చెస్తమని రామగుండం మాజీ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు. కేసీఆర్ గారి ప్రభుత్వ హాయంలో ఎంత గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో రెండు ఫిలర్లు కుంగయని సాకుచూపి ఇప్పటికీ వరకు ఎలాంటి మరమత్తులు చేయడం లేదన్నారు. కేవలం కేసీఆర్ ను బాదనాం చేయాడానికే బిఆర్ఎస్ పార్టీ పై బురదచల్లడానికి రైతులకు సాగునీరు అందించక ఇబ్బందులు పెడుతున్నరని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి పంపింగ్ మెదలుపెట్టి సుందిళ్ల అన్నారం బ్యారేజీలో నీటిని నిల్వ చేయాలని లేదంటే మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్దను పైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తున్నరని, ఈ నెల 9 న కార్మిక సంఘాల జె.ఎ.సి తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మేకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విలేఖరుల సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురలీధర్ రావు, బోడ్డు రవీందర్, నారాయణ దాసు మారుతి,




నీరటి శ్రీనివాస్, పిల్లి రమేష్, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్ దొమ్మేటి వాసు ఇరుగురాళ్ల శ్రావన్, జిట్టవేన ప్రశాంత్, బుర్ర వెంకటేష్, కొడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్, చింటూ యాసర్ల తిమ్మెతి రామరాజు కిరన్ జీ, నిమ్మరాజుల రాజు బచ్చాల రాములు, కర్రీ ఓదేలు రాయమల్లు పాల్గొన్నారు.

# మార్కండేయ కాలనీకి మంచినీటి ఎద్దడిని తీర్చండి

**-మూడు రోజులుగా రాని మున్సిపల్ నీళ్లు.**

**-అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా కాలనీ ప్రజలతో కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తాం.**

**-సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కనకరాజ్**





రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి (శుభోదయం న్యూస్): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ మార్కండేయ కాలనీ వాసులు త్రాగునీరు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత మూడు రోజులుగా మున్సిపల్ అధికారులు వాటర్ సప్లై చేయకపోవడం వల్ల ప్రజలు తాగు నీటి కోసం తండ్లాట పడుతున్నారని, తాగునీటిని వెంటనే సప్లై చేయకపోతే కాలనీ ప్రజలతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనకరాజ్ హెచ్చరించారు. ఎండాకాలంలో బోర్లలో నీరు ఇంకిపోయి ఇప్పటికి నీరు రాని పరిస్థితుల్లో ఉన్న మార్కండేయ కాలనీ వాసులు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా బి సి హాస్టల్ లైన్, సిద్ధి వినాయక వీధి ప్రజలు నీటి ఎద్దడినీ ఎదుర్కొంటున్నారని అన్నారు. వాటర్ సెక్షన్ లో పనిచేసే అధికారులు స్పందించి మార్కండేయ కాలనీ కి మంచినీటిని వెంటనే సప్లై చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి కి సింగరేణి, ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతి పత్రం

**తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): సింగరేణి సంస్థలు అన్ని విభాగాలలో సుమారు 35 వేల మంది కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని కాంటాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు , వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టి చట్టబద్ధమైన హక్కులు సౌకర్యాలు అమలయ్యే విధంగా సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి తీసుకురావాలనీ అమలయ విధంగా చర్యలు చేపట్టాలి.కోల్ ఇండియాలో జనవరి 2013 నుండి హై పవర్ వేతనాలు సింగరేణిలో అమలు చేయాలని, ఫ్యాక్టరీ యాక్ట్ ప్రకారం రామగుండంలోని. ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్టిపిసి లాంటి పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ సర్వీస్ పే, లివ్వులు ,పండగ సెలవులు, ఓ టీ చేస్తే డబల్ మాస్టర్, క్యాంటీన్ అలవెన్స్, డస్ట్ అలవెన్స్, ట్రావెలింగ్ అలవెన్స్, స్పెషల్ అలవెన్స్ ఉద్యోగ భద్రత లాంటివి అమలు చేయవలసిన యజమాన్యం కార్మికుల తప్పుదోవ పట్టించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇలాంటి జీవోలు అమలు చేయకుండా మేము అన్ని ఇస్తున్నామని చెప్పి కార్మికులను కార్మిక సంఘాలను నాయకులను మోసం చేస్తున్న ఆర్ ఎఫ్ సిల్ యాజమాన్యం ఇప్పటికైనా వారికి రావాల్సిన అన్ని అలావెన్స్ అమలు చేసి శ్రమించే కార్మికుని పొట్ట కొట్టకుండా వారి హక్కులు కల్పించాలని ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యాన్ని హెచ్చరించా రు.అదే కాకుండా త్వరలో లేబర్ కమిషనర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఆర్ ఎఫ్ సి ఎల్ లో కూడా అమలుకు నోచుకోలేదు కాబట్టి తమరు ఆర్ ఎఫ్ సి ఎల్ సింగరేణి సంస్థల పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు తగిన న్యాయం చేసే విధంగా యజమాన్యంతో చర్చించి ఇవన్నీ అమలు చేసే బాధ్యత తీసుకోవాలని కోరడం జరిగింది. సింగరేణిలో కూడా కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయాలని, కార్మికులతో పాటు కార్మికుని కుటుంబానికి కూడా ఉచిత వైద్యం సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని, మైన్స్ ఏరియాలో క్యాంటీన్ సౌకర్యం పూర్తిస్థాయిలో కనిపించాలి,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు వేతనాలు పెంచాలని, హామీలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి కి ఆర్ కే గార్డెన్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్జిట్టు అధ్యక్షులు కమటం సందీప్ కార్యదర్శి రాసగట్ల భాస్కర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ కార్మికులు ప్రవీణ్ రత్న శ్రీనివాస్, సింగరేణి ఏరియా హాస్పిటల్ కార్మికులు వెంకటేష్, రవి రాజ్, బోరింగ్ డిపార్ట్మెంట్ కార్మికులు, రవికుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనివ్వలన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష

శుభోదయం న్యూస్/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి జూలై 07: సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ రాములు సర్వే నెంబర్ 803 ఏ లో 11 గుంటల భూమి, సర్వే నెంబర్ 815 ఏదో 3 గుంటలో భూమి గల్లంతు అయిందని, భూ భారతిలో సర్వే చేయించి న్యాయపరంగా కొత్త పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కోండా రాజమ్మ సింగరేణి భూసేకరణ క్రింద తీసుకున్న నాలుగు గంటల భూమి లో 2 గుంటల కు మాత్రమే పరిహారం అందించారని, మరో 2 గుంటల భూమికి పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ అనే లఘు చిత్రానికి క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించిన గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలంగాణ లైఫ్ సినిమా ఛానల్ ఆధ్వర్యంలో






రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి (శుభోదయం న్యూస్): గోదావరిఖని చౌరస్తాలో తెలంగాణ లైఫ్ సినిమా ఛానల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాపల్లి కుమార్ పటేల్ రచన దర్శకత్వం మరియు నిర్మాణంలో రక్షణ అనే లఘు చిత్రాన్ని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ చేతులమీదుగా క్లాత్ కొట్టి షూటింగ్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. రక్షణ అనే లఘు చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుంది. ఈ రోజుల్లో జరుగుతున్నటువంటి విప్లవం మరియు రౌడీయిజం చదువు ఈ మూడింటిని దృష్టిలో పెట్టుకొని సమాజంలో రావాల్సిన మార్పు గురించి తీస్తున్నటువంటి ఈ చిత్రం నలుగురికి ఉపయోగ పడాలని సమాజంలో కొంతైనా మార్పు వస్తుందని ఆశిస్తూ తీస్తున్నటువంటి చిత్రం ఈ చిత్రం లో హీరోగా స0టి రమా కాంత్ , దామెర రాజేష్, వనపర్తి ప్రభాస్, స్వరూప రాణి,నిక్కత్,నిర్మల ,రాజేశ్వరి, చైతన్య రాణి, జక్కుల స్వప్న, సిరిశెట్టి తిరుపతి గౌడ్, తదితర నటి నటీమణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారుడు దామెర శంకర్, దయానంద్ గాంధీ, మ్యాజిక్ రాజా, చంద్రపాల్ కొమ్ము కుమార్ యాదవ్, మేకల శ్రీకాంత్ ,,పి ఎన్ పటేల్, ఉపేందర్, విజయ్ కుమార్, వంగ శ్రీనివాస్ గౌడ్, నాగ భూషణం గౌడ్, డాక్టర్ శంకర్ లింగం, కళావతి ,మధు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణం పై దుష్ప్రభావం పడకుండా చెత్త రీసైకిలింగ్ పటిష్టంగా చేపట్టాలి

**రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్):

పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా చెత్త రీసైకిలింగ్ పటిష్టంగా చేపట్టాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గౌతమి నగర్ లో డ్రై రీసోర్స్ సెంటర్ , కంపోస్ట్ యారర్డ్ ను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఇంటి వద్దనే తడి చెత్త , పొడి చెత్తగా వేరు చేసి ఇస్తే రీ సైకిలింగ్ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అన్నారు. అంతకుముందు హనుమాన్ నగర్ ప్రాంత వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కుక్క కాటు నుండి తప్పించు కోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై గోదావరి చౌరస్తా వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ తరువాత మేడిపల్లి రైతు వేదిక వద్ద వన మహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. అన్నపూర్ణ కాలనీ లో గోదాలపి చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో కొనసాగుతున్న పనులను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఎ ఇ తేజస్విని , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కిరణ్ , కుమారస్వామి , హెల్త్ అసిస్టెంట్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ శ్వేత , వార్డు అధికారులు పాల్గొన్నారు.





# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించటానికి ఆర్యన్ ఆస్పత్రి దోహదపడుతుంది

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

తెలంగాణా స్టేట్ బ్యూరో, దొ మ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),జూలై 7:
పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడానికి ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయం అని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు.బోయినపల్లిలో డాక్టర్ శశాంక్ నేతృత్వంలో స్థాపించిన ఆర్య ఆసుపత్రిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏలాంటి లాభాపేక్ష లేకుండా పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడానికి ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిసిందని వారి సేవా దృక్పథానికి తాను ఎంతో సంతోషించినట్లు తెలిపారు.పేద ప్రజలు చిన్న వైద్యం అవసరం అవసరమైతే చాలు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకుని పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు నష్టపోతుంటారని,అలాంటి వారు నష్టపోకుండా ఉండేందుకే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించడానికి ఆసుపత్రి యాజమాన్యం సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి అన్నిరకాల పరికరాలతో పాటు పేదలకు వారికి అందుబాటు ధరలలోనే సేవలు అందిస్తున్నారని అభినందించారు.అంతేకాకుండా ఈ ఆసుపత్రి ఏర్పాటు వలన కనీసం 30మందికి నిరుద్యోగ సమస్య తీర్చిన వారమవుతామని వారు ఆసుపత్రి సేవలు అందించడం వారి గొప్ప ఔన్నత్యానికి నిదర్శనం అన్నారు.బోయినపల్లి ప్రాంతంలోని బస్తీలలో ఎంతో మంది



పేదలు,మధ్యతరగతి ప్రజలు జీవిస్తుంటారని అలాంటి వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికే ఈ ఆసుపత్రి నెలకొల్పినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్, ఆరో వార్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## పూచికత్తు లేకుండా 5 కోట్ల వరకు రుణాలు..

### -జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): బడుగు బలహీన వర్గాలకు చెందిన ఒత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ ప్రైజ్ పథకం ద్వారా లక్ష రూపాయల నుండి ఐదు కోట్ల వరకు ఎటువంటి పూచికత్తు లేకుండా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చినట్లు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ తెలిపారు. సోమవారం పెద్దపల్లి జిల్లా రంగంపల్లి లో గల ఎం కె ఆర్ బ్యాంకెట్ హాల్లో నిర్వహించిన సిజిఈ ఎం ఎస్ టి ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకంను సద్వినియోగం చేసుకొని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. లాభసాటి యూనిట్ ను నెలకొల్పుకొని పదిమందికి ఉపాధి కల్పించేందుకు ఉపయోగపడే ఈ పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఈ నేషనల్ ఎజీఎం మూర్తి, ఎం ఎస్ ఎం ఈ డిప్యూటీ డైరెక్టర్ దశరథ్, ఇండస్ట్రియల్ ఏ డి కీర్తి కాంత్, ఎం ఎస్ ఎం ఈ ఎన్జీవో మస్తాన్ ఖాన్, ఎల్ డి ఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, హెచ్ డి ఎఫ్ సి, ఎస్బిఐ ,బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్,
పలు బ్యాంకులకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దళితుల అణగారిన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కృషి మరువలేనిది

### -తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ మాదిగ

తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 6: దళితుల అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ అన్నారు. ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు శాంతినగర్ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు దొమ్మాటి నాగమణి మాదిగ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను పార్లమెంట్ సాక్షిగా,అంటరాని వారి సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం జగజీవన్ రామ్ విశేషంగా కృషిచేసాడని పేర్కొన్నారు.

## ఏడో వార్డులో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన.....

### బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 7: మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుకా నర్మదా మల్లికార్జున అన్నారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు ఏడో వార్డు పరిధిలోని రవి కాలనీ, ఎస్.పీ కాలనీ,లాల్ బజార్ శాస్త్రి నగర్ బోర్డు నిధులతో మంజూరైన రూ.22.5 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజ్ పనులకు బోర్డు నామినేట్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్ శంకుస్థాపన చేశారు.అనంతరం మాట్లాడుతూ. వార్డులో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్,ప్రశాంత్ ప్రభు,మనోహర్,శ్రీధర్ రెడ్డి,మహేందర్,రాజు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలి

### సూర్యాపేట జిల్లా ఆదివాసి ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు బాబు నాయక్



అనంతగిరి, జూలై 07 (శుభోదయం న్యూస్): పెద్దపూసల కార్తి మొదటి మంగళవారం జులై 8వ తేదీన చాందినీ రాత్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజుసీత్ల భవాని( గోడ్ల దాటుడు) పండుగ జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా ఆదివాసి ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు బాబు నాయక్ కోరారు.
మొదటి పండుగ, ఏడు గురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండాలని, గో సంపద బాగుండాలని, తండాలో ఎలాంటి అంటూ రోగాలు రాకుండా, రాష్ట్ర వ్యాప్తంగ ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో మొదటి మంగళవారం ప్రపంచ బంజారాలు జరుపుకునే పండగ సీత్ల భవాని పండుగని లంబాడీల ఆరాధ్య దైవాలు అయిన కంకాళీ (కాళిక మాత) యాదీ, తోల్జా (తులజ భవాని) యాడీ, మ్యారామ (జగదాంబ మాత) యాడీ, సీత్ల యాడీ(సీతమ్మ మాత), మంత్రా ల్ (మంత్రాల్ మాత) యాడీ, హింగ్లాజ్ యాడీ(హింగ్లాజ్ మాత), ద్వాల్ అంగల్ యాడీ ఇలా ఏడు అమ్మ వార్లను కొలిచే పండుగ సీత్ల భవాని పూజ. రాష్ట్రంలో ప్రతి తండా నాయకుల, జాతి పెద్దల. కుల పెద్దల, కుల సంఘాల నాయకులను సంప్రదించి ఈ సారి రాష్ట్రం మొత్తం మీద ఒకే రోజున చేయడానికి రాష్ట్ర లంబాడీ నాయకులు నిశ్చయించడము జరిగిందని అన్నారు.కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షలపై చిలుకు జనాభా ఉన్న లంబాడీలు ఒకే రోజు జరిపి యూనిటీని నిరూపించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించాలని బానోతు బాబు నాయక్ కోరారు.



## కూకట్పల్లి నూతన సీఐ కే.వి.సుబ్బారావు గారిని కలిసిన ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), జూన్ 6: కూకట్పల్లి నూతన సీఐగా కే.వి.సుబ్బారావు మరియు మూసాపేట్ సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ గా గిరిష్ కుమార్ గారు ఇటీవల పదవి భాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిరువురుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, కర్కనాగరాజు అనంతరం వారికి శాలువాతో సత్కరించి పూల బోకెతో శుభాకాంక్షలు తెలియజేసారు. సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ముక్కుసూటిగా పనిచేస్తానని అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.యన్.టి.యు.సి నాయకులుజక్కుల అశోక్, జగన్, పాషా, రమేష్ పాటిల్, కర్క మహేష్,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుమలగిరి చౌరస్తాలో సితార హొటల్ ను ప్రారంభించిన. ఎమ్మెల్యే శ్రీ గణేష్,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),జూలై 7:
కంటోన్మెంట్ బోర్డు తిరుమలగిరి చౌరస్తాలోని నిర్వాహకులు మహమ్మద్ షాహమీర్,సయ్యద్ అఖిల్ అహ్మద్ ఏర్పాటుచేసిన సితార హొటల్ ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన ,రుచికరమైన భోజనము అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర భక్తులకు పండ్లు నీళ్ళు పంపిణీ చేసిన బీర్కూర్ లయన్స్ క్లబ్ సభ్యులు.




బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రం లో తొలి ఏకాదశి సందర్భంగా బైరాపూర్ పుట్టలేశ్వర మందిరానికి పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు బీర్కూర్ లయన్స్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో పండ్లు నీటిని అందజేసినారు. నూతనంగా లయన్స్ క్లబ్ లో చేరిన కిరణ్,మరియు బీర్కూర్ మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, లింగప్ప, విజయేందర్, కార్తీక్ తదితర వ్యక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలో 42 దుకాణాల వేలం పాట

శుభోదయం న్యూస్ ప్రతినిధి/ శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఫేజ్–%×% డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలో (42) వాణిజ్య దుకాణాలకు ఈనెల తొమ్మిదవ తేదీన వేలం పాట వేయబడుతున్నాయని డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలోని నివాసితుల సంక్షేమ సంఘం సభ్యులను సంప్రదించగలరని వారు కోరారు.

## బోయిన్పల్లిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్)జూలై 7: కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూ బోయిన్పల్లి బాపూజీ నగర్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజిత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో బాపూజీ నగర్ లోనీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజిత్ కళ్యాణ్,సహాయ కార్యదర్శి కంపెల్లీ శ్రీకాంత్,కొమురయ్య,టీంకు నాగ,లక్ష్మణ్,ప్రేమ్ కుమార్,లింగం తదితరులు పాల్గొన్నారు.